


- క్రాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ శంఖారావం: రైతు డిక్లరేషన్ ప్రామీలను గాలికొదిలేసిన రేవంత్ సర్కార్
- మిషన్ కాకతీయ, భక్త రామదాసు ప్రాజెక్టులతో వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్ గారిదే.
- సీతారామ ప్రాజెక్టు కాల్వల మట్టిని దోచుకుంటున్న జిల్లా మంత్రులు : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్
- బుగ్గపాడు ఫుడ్ పార్క్ భూముల కేటాయింపులో వందల కోట్ల కుంభకోణం సమగ్ర విచారణకు సండ్ర వెంకట వీరయ్య డిమాండ్.
- ఈ నెల 24న సత్తుపల్లి శిక్షణా శిబిరానికి విచ్చేయనున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్

వనం నాగయ్య , కెరటం న్యూస్

తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమ కాలం నుండి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతాంగ పక్షపాత్రేనని, నాడు కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా సాగిన పోరాటం వల్లే నేడు తెలంగాణ సస్యశ్యామలమైందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌స్పష్టం చేశారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ అధికారం చేపట్టిన వెంటనే సాగునీరు, వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. కాకతీయుల కాలం నాటి, నిర్లక్ష్యానికి గురైన దాదాపు 40,000 గొలుసు కట్టు చెరువులను 'మిషన్ కాకతీయ' పథకం ద్వారా రికార్డు కాలంలో పునరుద్ధరించి, కరువు ప్రాంతాలను జలకళతో ఉట్టిపడేలా చేసిన ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు.ఖమ్మం జిల్లా పరిధిలోని అత్యంత వెనుకబడిన పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల సాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చేందుకు 'భక్త రామదాసు ప్రాజెక్టు'ను కేవలం 9 నెలల రికార్డు కాలంలో పూర్తి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. జిల్లాను మరింత సస్యశ్యామలం చేసేందుకు తలపెట్టిన 'సీతారామ ప్రాజెక్టు' పనులను కూడా బీఆర్ఎస్ హయాంలోనే 90 శాతం పూర్తి చేయడం జరిగిందని, అయితే 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఆరు నెలలుగా కనీసం ఒక్క తట్టెడు మట్టి పని కూడా చేయకపోగా, గతంలో తవ్విన కాల్వల మట్టిని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అక్రమంగా అమ్ముకుంటూ దోపిడీకి తెరలేపారని తీవ్రంగా ధ్వజమెత్తారు.వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ దగా: ఎన్నికల సమయంలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట ఎకరాకు ?15,000 పెట్టుబడి సహాయం అందిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన కాంగ్రెస్, నేడు ఆర్థిక ఇబ్బందుల నెపంతో రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్,మొక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధరతో పాటు 10 రకాలపంటల కు మద్దతు ధర ఇస్తామనిమేనిఫెస్టోలో హామీ ఇచ్చి, నేడు ఆ ఊసే ఎత్తకుండా రైతుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్య మంత్రి గా ఉన్నప్పుడు గ్రామగ్రామాన



కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చి వరి గింజ వరకు కొనుగోలు చేస్తే..నేడు కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు లేక, లారీల రవాణా సదు పాయం లేక, మిల్లుల్లో అన్‌లోడింగ్ కాక రైతులు నడి రోడ్డుపై అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక లోపాలు, యాప్‌ల నెపంతో కాలయాపన చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఎంత చెబితే అంతకంటే ఎక్కువ కొనలేమని బాధ్యతారాహిత్యంగా మాట్లాడు తున్న వ్యవసాయ శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి తక్షణమే తెలంగాణ రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిచో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతాంగ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బుగ్గపాడు ఫుడ్ పార్క్ భూముల కేటాయింపులో క్విడ్ ప్రో కో:సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజక వర్గ పరిధి లోని బుగ్గపాడు ఫుడ్ పార్క్ భూముల కేటాయింపు లో ఒక పెద్ద కుంబ కోణం చోటుచేసుకుంద ని ఆరోపించా రు. ధరల తీవ్ర తగ్గింపు: తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిబంధనల ప్రకారం ఎకరా కనీస మద్దతు ధర రూ.40 లక్షలుగా నిర్ణ యిస్తే, దానికి విరుద్ధంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఒక ప్రైవేట్ రొయ్యల సీడ్ కంపెనీకి కేవలం రూ.21 లక్షలకే 75 ఎకరాల పైగా భూమిని కేటాయించడం వెనుక ఉన్న మతలబు ఏంటో ప్రభుత్వం సమాధానం చె ప్పాలి. మంత్రివర్గ, అంతర్జాతీయ సంస్థల అను మతు లు ఎక్కడ?: గతంలో దివంగత వైఎస్సార్ హయాం లో పేద గిరిజనులు, ఎస్సీ, ఎస్టీల నుండి సేకరించిన ఈ భూమిని, కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో మౌలిక వసతులు కల్పించిన అనంతరం ఇంత తక్కువ ధరకు కేటాయించడానికి రాష్ట్ర క్యాబి నెట్ ఆమోదం ఉందా? ఇందులో నాబార్డ్ వాటా 30%, కేంద్ర ప్రభుత్వ వాటా ఉండగా... వారి నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా ఏకపక్షంగా ఎలా కేటాయిస్తారు? దీని వెనుక జిల్లాకు చెందిన ఏ మంత్రి వర్గం, లేదా వారి కుమారుల హస్తం ఉందో స్పష్టం చేయాలి. ఉపాధిపై స్పష్టత కరువు: ఈ ప్రైవేట్ పరిశ్రమలో స్థానిక యువతకు 90 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారనే నిబంధనలపై ఎలాంటి స్పష్టత లేదు. అలాగే సీతారా మ ప్రాజెక్టు కాల్వల నుండి వచ్చిన కోట్ల రూపాయల విలువైన మట్టిని ఇక్కడ లెవెలింగ్ పేరిట అక్రమంగా తరలించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారు. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ భూముల కేటాయింపుపై పునసమీక్ష జరిపి, సమగ్ర విచారణకు ఆదేశించాలని, ప్రస్తుత మార్కెట్ ధరకే భూములను విక్రయించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న సత్తుపల్లిలో బీఆర్ఎస్ సంస్థాగత శిక్షణా శిబిరం ఈ నెల 24వ తేదీ (బుధవారం) ఉదయం 10:30 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు సంస్థాగతబలోపేతంపై ఒక రోజు శిక్షణా శిబిరం నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విచ్చేస్తున్నారు. ఇది అంతర్గత శిక్షణాశిబిరం కనుక, పార్టీ నిర్దేశించిన బూత్ స్థాయి ఇన్ ఛార్జులు, ఆహ్వానితులు మాత్రమే సకాలంలో హాజరు కావలసిందిగా కోరడమైనది. ఈకార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జేసీ (గుండాల) కృష్ణ, అడ్వకేట్ జేఏసీ బిచ్చాల తిరుమలరావు, మాజీ మండల మరియు నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నం బ్రహ్మయ్య, నాయకులు ఉన్నారు.






వనం నాగయ్య, కెరటం న్యూస్

మధిర టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రెస్ మీట్ లో లింగాల కమల్ రాజు మాట్లాడుతూ గతంలో 33 రకాల సన్న వడ్లకు ఇచ్చే బోనస్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు రకాల కే కుదించి రైతు కంట కన్నీరు తెప్పిస్తున్నదని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టినారు. అధికారం కోసం రైతులు అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అన్ని రకాల సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తాము అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక తెప్ప తగలేసినట్లు ఉంది కాంగ్రెస్ వ్యవహారము అని కమల్ రాజు దుయ్యబట్టారు. రేవంత్ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తాము అని చెప్పిన గొప్పలకు రైతుల తిప్పలు పడుతున్నార న్నారు. బోనస్ ఇస్తుంది అనే ఆశతో రైతులు సన్నాలనే పండిస్తున్నారు. కానీ ప్రస్తుతం ఏడు రకాల కు మాత్రమే కుదించి రైతులను మోసం చేస్తుంది. అని కాంగ్రెస్ డిఎన్ఏ లోనే మోసం ఉన్నదని విమర్శించి నారు. రైతులకు ఏదో చేస్తున్నాము అని చెప్పే కాంగ్రెస్ అధి.కారంలోకి వచ్చిన ప్పటినుండి ప్రతి విషయంలో మోసం చేస్తున్నది. అధికారం లోకి రాకముందు లగేత్తండి పరిగెత్తండి అని చెప్పి రెండు లక్షల రుణం అని మాయ మాటలు చెప్పి అనేకమందికి ఇవ్వకుండా ఎగ్గొట్టింది రైతు భరోసా ఎకరానికి 15000 అని మోసం చేసింది కాంగ్రెస్ అలాగే ఎరువుల కోసం కళ్ళు కాయలు కాసేలా చేసి లైన్లో నిలబెట్టి అది కూడా ఇవ్వటం చేతగాక ఎటువంటి ప్రణాళిక లేక యాప్ ని తీసుకువచ్చి రైతుల కంట కన్నీరు పెట్టిస్తుంది. ఇప్పుడు సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం చేతగాక కేంద్ర ప్రభుత్వంపై సాకులు చెబుతూ ముఖ్యమంత్రి రేవంత్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, డిప్యూటీ మంత్రి బట్టి తమ చేతకానితనాన్ని బయట పెట్టుకుంటున్నారు. అని ఘాటుగా విమర్శించినారు. ఇకనైనా అబద్ధపు మాటలు కట్టిపెట్టి రైతులకు సన్న వడ్లకు 33 రకాల సన్న వడ్లకు గతంలో ఇస్తాము అని చెప్పిన 500 రూపాయల చొప్పున ప్రతి బస్తాకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేవలం ఖమ్మం జిల్లాలోనే ఈ వానాకాలం సీజన్లో 3.20 లక్షల ఎకరా లలో సన్నాల వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచన వేశా రని ప్రతి గింజను రైతుల వద్ద నుండి కొనాలని లేనియెడల రైతులతో ప్రత్యక్ష కార్యాచరణ ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తాము అని హెచ్చరించినారు రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వము మనుగడ కూడా సాధించలేదని అది తెలుసుకొని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో మధిర మేజర్ సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ మధిర మున్సిపాలిటీ బీఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్ వైవిఅప్పారావు రాయపట్నం సర్పంచి కంచం గోపి, టిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు రావూరి శ్రీని వాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి పల్లపోతు వెంకటేశ్వరరావు వంకాయలపాటి నాగేశ్వరావు, మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి, బిఆర్ఎస్ నాయకులు ఆళ్ల నాగబాబు ఆయిలూరి ఉమామహేశ్వర్ రెడ్డి కటికల సత్యనారాయణ రెడ్డి, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, బొగ్గుల వీరారెడ్డి, పల్లపాటి కోటేశ్వరరావు, రాయుడి భద్రయ్య, మొరుబోయిన ప్రసాద్, పరిటాల పూర్ణచంద్రరావు నాగులవంచ రామారావు, కోట కోటేశ్వరరావు ఆరుద్ర కొండలరావు, నీలం రమేష్, అబ్బురి రామన్, జల్లా ప్రవీణ్, దిల్ తదితరులు పాల్గొన్నారు.

- ధాన్యంపై కాంగ్రెస్ దగ నయవంచన మోసానికి కేరాఫ్ కాంగ్రెస్
- వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని రైతును రాజును చేసిన కెసిఆర్
- ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు దగా రాజ్యం
- ధాన్యం కొనుగోలులో దగ రైతు భరోసాకు కోతలు
- రైతు భీమాకు మంగళం పాడిన కాంగ్రెస్
- జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజు

